ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.04.06.2026 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, వెనిజులా తాత్కాలిక అధ్యక్షులు డెల్సీ రోడ్రిగ్స్ ల మధ్య ఈరోజు న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరగుతాయి.

2. వారణాసిలో రెండు రోజుల పాటు జరిగే రెండవ బ్రిక్స్ సాంస్కృతిక వర్కింగ్ గ్రూప్ సమావేశాలు ఈ రోజు ప్రారంభమవుతాయి.

3. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు నుండి రెండు రోజుల పాటు త్రిపురలో పర్యటిస్తారు.

4. కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి వేగంగా విస్తరిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO హెచ్చరించింది.

-------------------------------

**PM - VENEZUELA PREZ TALKS**

న్యూఢిల్లీలో ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, వెనిజులా తాత్కాలిక అధ్యక్షులు డెల్సీ రోడ్రిగ్స్ ల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగుతాయి. ఈ చర్చల్లో భారత్-వెనిజులా సంబంధాల సమగ్ర స్వరూపంతో పాటు ఇంధన భద్రత, వర్తకం-పెట్టుబడులు, ఫార్మాస్యూటికల్స్, ఆరోగ్య సంరక్షణ, రవాణా, పునరుత్పాదక ఇంధన రంగాలలో మరింత సహకారాన్ని పెంపొందించుకునే అవకాశాలపై దృష్టి సారిస్తారు. ఐదు రోజుల భారత పర్యటన నిమిత్తం రోడ్రిగ్స్ నిన్న న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆమెతో పాటు విదేశీ వ్యవహారాలు, ఆర్థిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, సమాచార-ప్రసారాలు, రవాణా శాఖ మంత్రులతో కూడిన ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా

వచ్చింది. రోడ్రిగ్స్ గతంలో విదేశాంగ మంత్రి హోదాలో 2015లో, అలాగే ఉపాధ్యక్షురాలి హోదాలో 2019, 2023, 2024, 2025లలో భారత్ ను సందర్శించారు.

భారతదేశ సాంకేతిక, పారిశ్రామిక సామర్థ్యాలను అవగాహన చేసుకోవడానికి, భాగస్వామ్య అవకాశాలను అన్వేషించడానికి వెనిజులా ప్రతినిధి బృందం ఇంధన, ఫార్మాస్యూటికల్స్,, ఆటో రంగాలకు సంబంధించిన పలు ప్రాంతాలను సందర్శిస్తుంది. ఇంధన, పెట్టుబడుల రంగాలలో వెనిజులాకు భారత్ ఒక ముఖ్యమైన భాగస్వామిగా ఉంటూ వస్తోంది. ఇంధన రంగంలో భారతీయ పీఎస్‌యూలు వెనిజులాలో భారీగా పెట్టుబడులు పెట్టాయి, అలాగే అక్కడ తమ ఉనికిని మరింత విస్తరించుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయి.

**NSD**

--------------------------

## VARANASI - BRICS MEETING

వారణాసిలో రెండు రోజుల పాటు 'రెండవ బ్రిక్స్ సాంస్కృతిక వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుగుతాయి. ఈ సదస్సులో చైనా, బ్రెజిల్, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియాలతో సహా 11 దేశాల ప్రతినిధులు పాల్గొంటారు. సీనియర్ దౌత్యవేత్తలు, విధాన రూపకర్తలు, సాంస్కృతిక రంగానికి చెందిన నిపుణులు వివిధ అంశాలపై చర్చిస్తారు.

**NSD**

--------------------------

## REV CABINET – DECISIONS

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా విమాన ఇంధన ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో, దేశీయ విమానయాన సంస్థలను ఆదుకునేందుకు కేంద్ర క్యాబినెట్ 10 వేల కోట్ల రూపాయల బడ్జెట్ మద్దతును ఆమోదించింది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్... ఈ నిధులు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు అందుతాయని, ఇది విమానయాన రంగంపై ఆధారపడిన 77

లక్షల మంది ఉద్యోగులను రక్షిస్తుందని పేర్కొన్నారు. పశ్చిమాసియా సంక్షోభం వల్ల లీటర్ ATF ధర మార్చిలో 60.5 రూపాయలు ఉంటే, మే నాటికి 142 రూపాయలకు పెరిగిందని చెప్పారు.

**Byte - Ashwini Vaishnaw**

ఢిల్లీ-NCR పరిధిలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు వీలుగా పాత ట్రక్కులు, బస్సుల స్థానంలో కొత్త వాహనాలను తీసుకువచ్చేందుకు 9 వేల 585 కోట్ల రూపాయలతో కూడిన ప్రత్యేక పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ రెండేళ్ల పథకం ద్వారా దాదాపు రెండు లక్షల పాత ట్రక్కులు, 16 వేల బస్సుల స్థానంలో BS-6 లేదా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెడతారు.

**Byte - Ashwini Vaishnaw**

**NSD**

--------------------------

## AMIT SHAH - TRIPURA VISIT

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు నుండి రెండు రోజుల పాటు త్రిపురలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా పుష్పబంత ప్యాలెస్ హోటల్ శంకుస్థాపనలో పాల్గొంటారు. అలాగే లంకమురా వద్ద ఉన్న బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (BSF) సరిహద్దు చౌకీని సందర్శిస్తారు. రాష్ట్ర, కేంద్ర భద్రతాధికారులతో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తారు. అమిత్ షా పర్యటనను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక ఉన్నత స్థాయి పరిపాలనా, భద్రతా సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

**NSD**

--------------------------

## JAISHANKAR-LAO PDR FM

న్యూఢిల్లీలో నిన్న జరిగిన '10వ భారత్-లావో పీడీఆర్ జాయింట్ కమిషన్ సమావేశానికి' విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, లావో పీపుల్స్ డెమోక్రటిక్ రిపబ్లిక్ ఉప ప్రధాన మంత్రి,

విదేశాంగ మంత్రి థాంగ్సవాన్ తో కలిసి సహ-అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఇరుపక్షాలు వాణిజ్యం-పెట్టుబడులు, ఆరోగ్యం, ఇంధనం, డిజిటల్, కనెక్టివిటీ, అభివృద్ధి భాగస్వామ్యం, సామర్థ్య పెంపుదల సంస్కృతితో సహ్ వివిధ రంగాలపై సుదీర్ఘ చర్చలు జరిపాయి. అలాగే భారత్-ఆసియాన్ సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంతో పాటు ప్రాంతీయ పరిణామాల గురించి కూడా వారు చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ, భారత్, లావో పీడీఆర్ మధ్య అత్యంత సన్నిహితమైన నాగరికత, సాంస్కృతిక, ప్రజా సంబంధాలు ఇరు దేశాల మధ్య చారిత్రక కాలం నాటివని ఆయన గుర్తుచేశారు.

**BYTE : JAISHANKAR**

**NSD**

---------------------------

## PM - YOGASANA

ప్రపంచవ్యాప్తంగా యోగాకు విపరీతమైన ప్రజాదరణ లభిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నిర్వహిస్తున్న ఒకటవ ప్రపంచ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2026' ప్రారంభోత్సవంలో ప్రధానమంత్రి నరేందర్ మోదీ వర్చువల్ పద్ధతిలో పాల్గొంటారు. ఈ వేదిక ప్రపంచవ్యాప్తంగా ఉన్న యోగాభిమానులను ఒకచోటకు చేరుస్తుందని మోదీ అన్నారు. అంతర్జాతీయ క్రీడా రంగంలో యోగాసనాలకు ఇదొక కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని ప్రధానమంత్రి అభివర్ణించారు.

**NSD**

---------------------------

## WHO - EBOLA

కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి వేగంగా విస్తరిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO హెచ్చరించింది. జెనీవాలో జరిగిన విలేకరుల సమావేశంలో WHO డైరెక్టర్ జనరల్ - టెడ్రోస్ అధనామ్ మాట్లాడుతూ.. ఈ వైరస్ ఇప్పటికే చాలా వేగంగా విస్తరించిందని, ఆరోగ్య అధికారులు దానిని అదుపు చేయడానికి గట్టిగా ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.

ఇటీవలే ఈ వ్యాధి వ్యాప్తి ప్రధాన కేంద్రంగా ఉన్న ఇతూరి ప్రాంతాన్ని WHO చీఫ్ సందర్శించారు. ఈ వ్యాధిని అదుపు చేయడానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ వైరస్ ప్రస్తుతం కాంగోలోని ఉత్తర, దక్షిణ కివు ప్రాంతాలకు, అలాగే పొరుగు దేశమైన ఉగాండాకు కూడా వ్యాపించింది. మే నెల మధ్యలో ఈ వ్యాధి వ్యాప్తి ప్రారంభమైనప్పటి నుండి, కాంగోలో ఇప్పటివరకు 344 ఎబోలా కేసులు నమోదు కాగా 60 మంది మరణించారు.

**NSD**

--------------------------

## EVE IMD WEATHER

కేరళ, మాహే ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ పేర్కొంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్' హెచ్చరికను జారీ చేసింది. రాబోయే రెండు రోజుల్లో ఉత్తరాఖండ్, ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, కొంకణ్, గోవా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, అండమాన్ నికోబార్ దీవులు లక్షద్వీప్‌లలో కూడా భారీ వర్షాలు కురిస్తాయని పేర్కొంది. తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్మూ-కశ్మీర్-లడఖ్-గిల్గిట్-బాల్టిస్తాన్-ముజఫరాబాద్ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, జార్ఖండ్, మహారాష్ట్రలలో ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది.

**NSD**

--------------------------

**SHUKLA MP-I 04.06.2026**

**PM - VENEZUELA PREZ TALKS**

Prime Minister Narendra Modi will hold talks with acting President of Venezuela Delcy Rodríguez in New Delhi today. The discussions will involve the full spectrum of India-Venezuela relations and explore avenues for further cooperation in areas of energy security, trade and investment, pharmaceuticals, health care, transportation, and renewable energy. Ms Rodriguez

arrived in New Delhi yesterday on a five day visit to India. She is accompanied by a delegation comprising the Ministers of Foreign Affairs, Economy and Finance, Science and Technology, Communication and Information, and Transportation. Ms Rodriguez had visited India in her earlier capacity as Foreign Minister in 2015 and as Vice President in 2019, 2023, 2024, and 2025.

The Venezuelan delegation will visit several sites connected with energy, pharmaceuticals and auto sectors to gain insights into India's technological and industrial capabilities and to explore opportunities for collaboration. India has been an important partner of Venezuela in the areas of energy and investment. Indian PSUs have made significant investment in Venezuela in the energy sector and they are keen to explore opportunities for further enhancing their presence.

Ministry of External Affairs said, India and Venezuela enjoy warm and friendly relations, underpinned by cooperation in the energy sector, trade, and shared commitment to the Global South. It said, the visit is expected to further strengthen bilateral ties and deepen engagement between the two countries across diverse sectors.

**CB/ANUPAM/0532**

**SHUKLA MP-II 04.06.2026**

**WHO - EBOLA**

World Health Organization has warned that the Ebola outbreak in the Democratic Republic of Congo remains ahead of efforts to contain it. Speaking at a press conference in Geneva, WHO Director-General Tedros Adhanom Ghebreyesus said the virus had gained a big head-start and that health authorities were still catching up. The WHO chief, who recently visited Ituri Province, the epicentre of the outbreak, said he was encouraged by the level of commitment shown by local health workers and officials. However, he stressed that the virus remains ahead of response

efforts and called for faster action to contain the disease.
The virus has also spread to North and South Kivu provinces in the Democratic Republic of Congo and neighbouring Uganda.
Since the outbreak began in mid-May, the Democratic Republic of Congo has recorded 344 confirmed cases and 60 deaths.

**CB/BAIG/PTI/NET/0506**

**SHUKLA MP-I 04.06.2026**

**AMIT SHAH - TRIPURA VISIT**

Union Home Minister Amit Shah will arrive in Agartala this evening on a two-day visit to Tripura. During the visit, Mr. Shah will attend the foundation stone-laying ceremony of the Pushpabanta Palace Hotel, visit a Border Security Force (BSF) border outpost at Lankamura, and hold a high-level meeting with State and Central security officials. A high-level administrative and security meeting has also been organized by the State Government in connection with Mr Shah's visit.

**CB/Aditya Dutta/Agartala/mail/0455**

**SHUKLA MP-I 04.06.2026**

**PM - YOGASANA**

Prime Minister Narendra Modi has stated that Yoga is gaining tremendous popularity across the world. In a social media post, the Prime Minister said, he will join the 1st World Yogasana Sports Championship 2026 virtually today. The Championship will be held in Ahmedabad, Gujarat.

Mr Modi said, the platform has brought together Yoga enthusiasts from around the world. The Prime Minister has also defined it as a significant milestone on the global sporting roadmap for Yogasana. He has conveyed his wishes to those who have organised the event and its participants.

**CB/ANUPAM/RISHU/0451**

**SHUKLA MP-I 04.06.2026**

**JAISHANKAR-LAO PDR FM**

External Affairs Minister S Jaishankar co-chaired the 10th India-Lao PDR Joint Commission Meeting with Deputy Prime Minister and Minister of Foreign Affairs of the Lao People's Democratic Republic Thongsavan Phomvihane in New Delhi yesterday.

During the meeting, both sides held detailed discussions on various aspects including trade and investment, health, energy, digital, connectivity, development partnership, capacity building and culture. They also spoke about furthering India - ASEAN cooperation as well as developments in the region.

In his remarks, Dr. Jaishankar said, India and the Lao PDR share close civilisational ties, reflected in their common heritage of Buddhism and the Ramayana. He noted that relations between the two countries go back in history, based on deep cultural and people-to-people linkages.

Dr. Jaishankar said that Prime Minister Narendra Modi visited the Lao PDR in October 2024, during which a number of agreements and MoUs were signed. He added that both sides now have an opportunity to review these agreements and explore a wide-ranging agenda, including political cooperation, economic ties, defence, development partnerships, education, cultural exchanges, and multilateral cooperation.

**(BYTE : JAISHANKAR)**

**CB/ANUPAM/SHIVANG/0435**

**SHUKLA::ANJALI MP-I 4.6.2026**

**VARANASI - BRICS MEETING**

Varanasi, the parliamentary constituency of Prime Minister Narendra Modi and one of the world's oldest living cities, is once again set to witness a historic international event. After successfully hosting G20 meetings, Varanasi will now host the second meeting of the BRICS Culture Working Group today and tomorrow. Representatives from 11 countries including China, Brazil, Egypt, Ethiopia and Indonesia will take part in this meeting. The meeting will bring together senior diplomats, policymakers and cultural experts. More from our correspondent:

**CB/SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0414**

**SANJIO EP-I 03.06.2026**

**EVE IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange warning for heavy to very heavy rainfall over Kerala and Mahe tomorrow. Heavy rainfall is also expected over Uttarakhand, Parts of North Eastern India, West Bengal, Karnataka, Konkan, Goa, Tamil Nadu, Puducherry, Karaikal, Andaman and Nicobar Islands and Lakshadweep during the next two days. The Weather Agency has predicted thunderstorms accompanied by hailstorm in East Rajasthan, Himachal Pradesh, Madhya Pradesh, Jammu-Kashmir-Ladakh-Gilgit-Baltistan-Muzaffarabad for tomorrow. Meanwhile Thundersquall conditions are expected over Delhi, Chandigarh, Haryana, Punjab, Madhya Pradesh, Rajasthan, Karnataka, Telangana and Vidarbha tomorrow. IMD said that thunderstorms and lightning are expected over Uttar Pradesh, Andhra Pradesh, Gujarat, Jharkhand, and Maharashtra during the next two days. Furthermore, Dust Storm is expected over West Rajasthan, while hot and humid weather is expected over Odisha tomorrow.

The Met department said that a gradual rise in maximum temperatures by 2 to 3 degrees Celsius is expected over East India during the next two days.

For Delhi, IMD has predicted a partly cloudy sky tomorrow. According to the Weather Agency, the maximum temperature will be around 38 to 40 degrees Celsius in the national capital while the minimum temperature will hover around 27 to 29 degrees Celsius tomorrow.

**<><>ANUPAM/SAMARTH/1943**